సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 26, ఫిబ్రవరి 2025 పేజీలు - 8


### ప్రజలు వడదెబ్బకు గురికాకుండా

# తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం తన చాంబర్లో వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల వడదెబ్బ గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలని, తప్పని పరిస్థితి బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు తీసుకోవాలని, ఓఆర్ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాల వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు. సన్నని, వదులుగా ఉండే, లేత రంగు దుస్తులు వాడటం, సూర్యరశ్మి తలపై తగలకుండా టోపీ, టవల్ వంటివి ధరించడం చేయాలని చెప్పారు. ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఉదయం, సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎక్కువగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ,ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ఓఆర్ఎస్ ద్రావణంతోపాటు, తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. అలాగే ఐసిడిఎస్, ఇతర శాఖలలో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ను సంప్రదించాలని, సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పొట్ల శ్రీనివాస్ వడదెబ్బ కారణాలు, నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంత రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. రంజాన్ మాసంలో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. మసీదుల వద్ద పరిష్టమైన పారిశద్య చర్యలు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుం డా చూడాలని, ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చేలా చూడా లన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలు దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా జిల్లాను నిలిపేందుకు అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద అన్ని ఏర్పా ట్లు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూ రిటీ ఏర్పాట్లు చేస్తామని, అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి శుక్రవారం లాస్ట్ శుక్రవారం మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ఏసిపి రాహుల్ రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముందు

# 48 గంటలు సైలెంట్ పిరియడ్

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో**



వరంగల్ -ఖమ్మం -నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు తేది 25-02-2025 సాయంత్రం 4 గంటల నుండి తేది 27-05-2025 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందిం చిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు టి.యస్.యస్.పి సిబ్బందితో పాటు దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వీరందరూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరక విధులు నిర్వహించనున్నారు. జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు 163 బిఎన్ఎస్ఎస్ (144) సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. పోలింగ్కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని అన్నారు. వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడద్దని, లాడ్జిలు, గెస్ట్ హౌస్ లు, హొటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీల వారు తేది 25-02-2025 సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని అన్నారు.

# మాత శిశు సంరక్షణ విభాగాలను కలెక్టర్, ఎస్పీ తనిఖీ




**నల్గొండ జిల్లా బ్యూరో**

పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. కొన్ని కేసుల విషయంలో రోగులు, వారి సహాయకులు డాక్టర్లను, సిబ్బందిని పరుష పదజాలంతో దూషించడం వంటి సంఘటనలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా కాకుండా డాక్టర్లను ఇబ్బంది పెట్టవద్దని ఆమె కోరారు. గతంతో పోలిస్తే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్తో కలిసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాత, శిశు సంరక్షణ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, అంతేకాక సమర్థవంతులైన డాక్టర్లు ఉన్నారని, 24 గంటలు కాకుండా 48 గంటలు నిరంతరం పనిచేసేందుకు ఇక్కడ డాక్టర్లు సంసిద్ధులుగా ఉన్నారన్నారు. అంతేకాక ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని, సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని, రేడియాలజిస్ట్ను కూడా డిప్యూటేషన్ పై తీసుకోవడం జరిగిందని, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఉన్నంత మంది సిబ్బంది ఇక్కడ నియమించడం జరిగిందని తెలిపారు. అపారమైన సేవలు అందిస్తున్న డాక్టర్లకు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు కొన్ని కేసుల విషయంలో డాక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు జరిగాయని, అవి దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీతోపాటు, ఆసుపత్రిని సందర్శించినట్లు తెలిపారు. ఎవరూ చట్టాన్ని వారి చేతిలోకి తీసుకోవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, విషయాన్ని అతి సూక్ష్మంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. గడచిన ఆరు నెలల నుండి ఆసుపత్రిలో చాలా మార్పులు వచ్చాయని, అందువలన ప్రజలు సంఘ వ్యతిరేక శక్తుల ప్రోత్సాహంతో ఎలాంటి దురుసు ప్రవర్తనకు పాల్పడకుండా, డాక్టర్లకు, సిబ్బందికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కొంతమంది కావాలని డాక్టర్లను, సిబ్బందిని వేదిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేయవద్దని ఆయన కోరారు. దేవరకొండలో సైతం ఇలాంటి సంఘటన జరిగిన సందర్భంగా కేసులు మిగతా 3లో

సూర్య



# జటంగి వెంకటేశ్వర్లు యాదవ్ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ మోతే మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్




మోతే, మేజర్‌న్యూస్ : చివ్వెంల మండలం వట్టి ఖమ్మంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జటంగి వెంకటేశ్వర్లు యాదవ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ మోతే మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అన్నారు. మంగళవారం వట్టి కాంపౌండ్ గ్రామంలో వెంకటేశ్వర్లు యాదవ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాయర్ జటంగి వెంకటేశ్వర్లు మృతి సూర్యాపేట ప్రాంత ప్రజలకు తీరనిలోటు అని ఆయన అన్నారు. జటంగి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. జటంగి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి ఎలిమినేట్ రమేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు అజిత్, మిక్కిలినేని సతీష్, రాఘవపురం మాజీ సర్పంచ్ గుండాల గంగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ కేటుగాళ్లతో తస్మాత్ జాగ్రత్త...!

### ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరగాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వారి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలకు ఆన్లైన్ మోసాలపై పోలీసులు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అత్యాధునికమైన సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో రోజుకో పద్ధతిలో సైబర్ కేటుగాళ్లు అమాయకమైన ప్రజలే టార్గెట్ గా ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకు ఖాతా, ఓటిపి, మొబైల్ కేవైసీ అంటూ ఆన్లైన్ దొంగలు ఫోన్లు చేస్తున్నారని అటువంటి రహస్య వివరాలు ఫోన్లో చెప్పొద్దని మండల ప్రజలకు ఆయన సూచించారు. సోషల్ మీడియా అడ్వాన్స్ అయిన నేపథ్యంలో అపరిచితులతో ఈమెయిల్, ఫేస్బుక్ పరిచయాలు, క్రికెట్ బెట్టింగ్ లాంటి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఆన్లైన్ గేమ్స్, గుర్తింపు లేని స్టాక్ మార్కెట్ల పై పెట్టుబడులు పెట్టొద్దని యువతకు హెచ్చరించారు. అటువంటి కాల్స్ వస్తే 1930 లేదా 100కు డయల్ చేయాలని మండల ప్రజలకు సూచించారు. గుర్తింపు లేని ఆన్లైన్ యాప్ లలో లక్షల రూపాయలు రుణాలు తీసుకొని అవి తీర్చలేక పొలాలు, ఇల్లు, వాకిలి అమ్మి కుటుంబాలు రోడ్డున పడుతున్నారని దీనిని మండల ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సత్యనారాయణ, వినోద్, శిరీష, బీఆర్ఎస్ నాయకులు వనమాల మహేష్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఇంజ నరేష్



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ యాదగిరి మరణించగా వారి కుటుంబ సభ్యులను యువజన కాంగ్రెస్ నాయకుడు, ఇంజ నరసయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ పరామర్శించి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు, కాకల్ల శ్రీకాంత్, ఇంజ శ్రీరాములు, నాగయ్య,ఇంజ ఎల్లయ్య, చేర్యాల లక్ష్మయ్య, ఇంజ కృష్ణ, దాస్, గణేష్,బాల్ రామ్, నరేష్, బూడిద భాస్కర్, వినోద్, కుమార్, కర్ణకర్, వినయ్, ఏసు, నరేష్,స్వామి, జయంత్, కార్తీక్, పవన్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సాయం



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రం పరిధిలో బంటు గూడెంలో ఇటీవల మరణించిన ఉప్పరి నరసయ్య,పిట్టల సోమమ్మ కుటుంబ సభ్యులను స్వాతి చికన్ సెంటర్ కేదారి గౌడ్, నరేష్ గౌడ్ పరామర్శించి. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఇరు కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, రమేష్ గౌడ్, రవి,నాని, కనకయ్య, రామచంద్రయ్య, నరసింహ, భరత్,భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శిని సన్మానించిన గోశిక కరుణాకర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదగిరి బోనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం వలిగొండ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చౌటుప్పల పురపాలక కేంద్రంలోని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ వారిని సత్కరించారు. ఆయనతోపాటు సీనియర్ నాయకులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, బత్తుల దాసు, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, ధర్మారెడ్డి, ఈదయ్య గౌడ్, చిలువేరు జంగయ్య పాల్గొన్నారు.



# చల్లా వంశీచంద్ రెడ్డి నియామకం హర్షనీయం


### పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్చార్జిగా సీడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి నియామకం కావడం హర్షనీయమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ అన్నారు. వంశీచంద్ రెడ్డి నియామకమంతో జాతీయస్థాయిలో యువజన కాంగ్రెస్ బలోపేతం అవుతుందన్నారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉన్న వంశీచంద్ రెడ్డిని నియమించినందుకు రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

### – బిఆర్ఎస్ జిల్లా నాయకులు యషిల్ గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకులు, జెవైజి ఫౌండేషన్ చైర్మన్ జడల యశిల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫల మైందని, అమలు చేసిన హామీలను కూడా అసంపూర్తిగా మిగిలి పోయినాయని విమర్శించారు. కేవలం 12నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. సంవత్సరం కాలంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక పారిశుధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు సమయానికి రాక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని యశిల్ గౌడ్ చెప్పారు. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కోరారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమాజంలో గల వివిధ హోదాలను కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంటి సంబంధిత వేషాధారణలను ప్రదర్శించి అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు మంచి హోదాల్లో ఉండాలని, అందుకు నిరంతరం కృషి చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుల శ్రమను ఈ ఒక్కరోజు అనుభవించిన మీరు నేటిలాగే గుర్తుంచుకొని ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, లింగాల శ్రీనివాస్ గౌడ్, రేణుక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వీరమల్ల లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి





నూతనకల్, మేజర్‌న్యూస్ : వీరమల్ల లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మంగళ వారం మండల కేంద్రానికి చెందిన వీరమల్ల లింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి, మండల సీనియర్ నాయకులు యాస ముత్తారెడ్డి, ఇమ్మిరెడ్డి మల్లారెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ భూరెడ్డి సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు యాస పుల్లారెడ్డి, బండపల్లి సాగర్, నకిరేకంటి వెంకన్న, మాజీ వార్డ్ సభ్యులు పూజల కోటయ్య, జెసిబి వెంకన్న, వీరమల్ల కోటయ్య, వీరమల్ల హుస్సేన్, మేడిపల్లి అశోక్, సేవాదళ్ మండల అధ్యక్షుడు నెల్లుట్ల మహేష్, బండపల్లి చందు, జలంధర్, వెంకటేష్, బత్తిని వెంకటేష్, నెల్లుట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యం పంచాయతీ కార్యదర్శి సస్పెన్స్

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : బొమ్మలరామారం గ్రామపంచాయతీ కార్యదర్శి కె.పద్మజ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పండ్ చేయడం జరిగిందని జిల్లా పంచాయతి అధికారి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తప్పుడు పన్నుల రసీదులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినారని తెలిపారు. గ్రామపంచాయతీలో సానిటేషన్ సరిగా లేదన్నారు. బిల్డింగ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి రికార్డులను సక్రమంగా నిర్వహించలేదని తెలిపారు.

# బ్యాంకు అధికారుల ఒత్తిడితో రైతు ఆత్మహత్యాయత్నం....



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం తేనేపల్లి తండాలో ఘటన... అపస్మారక స్థితిలో ఉన్న రైతుని ఆసుపత్రికి తరలించిన బంధువులు. వ్యవసాయ భూమిలో జెండాలు పాతి భూమిని వేలం వేస్తామని నోటీసులు ఇస్తూ ఎన్‌డిసిసిబి గుర్రంపోడు బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ బెదిరించడంతో మనస్థాపానికి గురై రైతు వడిత్య జవహర్ లాల్ ఆత్మహత్య పాల్పడ్డాడని కుటుంబ సభ్యుల వెల్లడించారు. నోటీసులు ఇవ్వడానికే వెళ్ళామంటున్న బ్యాంకు మేనేజర్.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

## సిఐ బీసన్న






హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుమలగిరి సాగర్ పిడిఎఫ్ బియ్యంను చిలకాపురం డీలర్ నరసింహ మరికొంతమంది నాయకులు బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమయంలో మెరుగైన సమాచారంతో సీఐ బీసన్న సూచనలతో నిందితులను పట్టుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్, సిబ్బంది ఏఎస్ఐ గురునాథం హెచ్‌సి శంకర్ బాబు, వెంకటేశ్వర్లు, పీసీ రామకోటి, జావిద్, సురేష్, హెచ్‌జి నరసింహలను ఎస్సై సంపత్ గౌడ్ చాకచక్యని కొనియాడి డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అభినందించడం జరిగింది.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. కటకం వెంకన్న(55) తండ్రి అయోధ్య హార్ట్ ఎటాక్‌తో మరణించడం జరిగింది. వెల్డింగ్ షాప్, సిమెంట్ బ్రిక్స్ తయారీ వృత్తి కొనసాగించేవాడు. అతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె గలరు. హార్ట్ ఎటాక్‌తో అనుకోకుండా మరణించడంతో స్నేహితులు, గ్రామస్తులు విషాదంలో మునిగినారు.

# మాత శిశు సంరక్షణ విభాగాలను కలెక్టర్, ఎస్పీ తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

నమోదు చేయడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కావాలని రెచ్చగొట్టి దాడులు చేసే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం, అలాగే ప్రభుత్వ సంస్థల్లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనల ప్రకారం నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన సెక్యూరిటీ పై సమీక్షించడం జరిగిందని, ఇదివరకే ప్రభుత్వాసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోగులతో వచ్చిన వారు కాకుండా బయట వ్యక్తులు ఒక గుంపుగా వచ్చి ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇకపై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిఘాను తీవ్రతరం చేస్తామని, ఎవరైనా డాక్టర్లు, సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటిండెంట్ అరుణశ్రీ, డాక్టర్లు తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట అయ్యప్ప

# ఆలయ కమిటీ అధ్యక్షులుగా సుడుగు శ్రీనివాస్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో సుడుగు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. పెద్ది శ్రీనివాస్ గుప్త ప్రధాన కార్యదర్శి, బింగి పాండు రంగం కోశాధికారిగా ఎన్నుకోవడం జరిగింది. సుడుగు శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప ఆలయ ట్రస్టు బోర్డు అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికవడం గమనార్హం అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆయన అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఆలయానికి చేసిన అభివృద్ధి పనులు కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా అధ్యక్ష పదవి ఇచ్చారని కొంతమంది ట్రస్ట్ బోర్డు సభ్యులు అంటున్నారు. గతంలో ఈ ఆలయానికి సుడుగు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు కొంత భూమిని విరాళంగా ఇచ్చారు. అని ట్రస్ట్ బోర్డు సభ్యులు తెలిపారు.

# అట్టహాసంగా మునగాల విజ్ఞాన మహోత్సవం



మునగాల, మేజర్‌న్యూస్ : విద్యార్థులు అన్వేషణ ద్వారా తమలోని సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా, మునగాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం నేతృత్వంలో నిర్వహించిన మునగాల విజ్ఞానోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ప్రయోగపూర్వకంగా స్వయంగా తెలుసుకున్న విషయాలు పూర్తి విజ్ఞానాన్ని అందిస్తాయని ఆయన అన్నారు. మండల విద్యాశాఖ సౌజన్యంతో, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం భాగస్వామ్యంతో ఆద్యంతం అట్టహాసంగా నిర్వహించిన ఈ సైన్స్ దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన చిన్నారులు 76 సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారని సైన్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు, విజ్ఞాన వేడుకల కన్వీనర్ శ్రీరామ్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్‌తో పాటు నృత్యరూపకాలు కూడా అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశ్రాంత మండల విద్యాధికారి కీర్తిశేషులు గంధం నర్సయ్య విజ్ఞాన ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల విద్యాధికారులు గుండు సైదులు, ఓరుగంటి రవి, మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరెడ్డి, టి.లక్ష్మి నరసింహారావు, ప్రిన్సిపల్ బోర సైదయ్య గౌడ్‌లను, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాసరావు, ఎండి.యాకుబ్ అలీ, శ్రీనివాసరావు, గోవర్ధన్, జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ ఆజం అలీ తదితరులను అబ్దుల్ కలామ్ సైన్స్ ఫోరం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ విజ్ఞాన ఉత్సవంలో చక్కని ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయులు వల్లపట్ల దయానంద్, రిటైర్డ్ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ సైన్సు గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE
II ADDL. DISTRICT JUDGE
(MACT) AT KARIMNAGAR
M.V.O.P. No.[ 37 ] of 2023
Between:
**Kukkala Swapna & others** ...Petitioners
And
**Kamre Vinod & Others** ...Respondents
To,
**R3]. Bobbili Mahesh S/o Lingaiah R/o Phanigiri Village of Nagaram Mandal of Suryapeta District. TS.**

Whereas the above named Petitioners had filed the above OP for Grant of Compensation an account of the death of kukkala suman caused in a motor Vehicle accident against you the R3 above stated and other respondents.

Please take notice that the above said OP is posted on **28-03-2025 at 10:30 A.M** before the above said Court for your appearance and counter if any in above subject matter, otherwise case will be called and determined as per law.

// BY ORDER OF THE COURT //
[G. SRINIVAS GOUD]
# H.No.3-1-197/1,
Vasundra Nursing Home Complex,
Christian Colony KARIMNAGAR.
Mobile No.98498-36469

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గాంధీజీ విద్యార్థుల ప్రతిభ

**- రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విజయదుందుభి మ్రోగించిన గాంధీజీ విద్యార్థులు**

**- కరాటే పోటీల్లో పథకాలను సాధించిన విద్యార్థులను అభినందించిన ఎస్ఐ**

**- కరాటే శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి దోహదపడుతుంది**

**- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**



చండూరు, మేజర్‌న్యూస్ : చండూరు పట్టణ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చి, పతకాలు సాధించిన విద్యార్థులకు స్థానికులు ఎస్.ఐ. నర్సింగ్ వెంకన్న అభినందనలు తెలియజేశారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని శివాంజనేయ గార్డేన్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ వారియర్స్ కప్- 2025లో చండూరు గాంధీజీ పాఠశాల విద్యార్థులు ఏకాంగా పది బంగారు పథకాలు, ఏడు రజత పథకాలు, 7 కాంస్య పథకాలు, 4 ప్రశంస పథకాలు సాధించి విజయ దుందుభి మ్రోగించారు. బంగారు పథకాలను సాధించిన విద్యార్థులు శ్రీనిధి, ఓం, ఐశ్వర్య, చక్రధర్, అభినయ్, లలిత్ కిషోర్, విజయ్ కాంత్ లు, వెండి పథకాలు సాధించిన విద్యార్థులు సహస్ర, దినేష్, చరణ్, అభినవ్, గోపిలతలు, కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు దినేష్, గోపిలత, తేజస్విని, లలిత్ కిషోర్, త్రినాధ్, ఆశ్రిత, విజయ్ కాంత్ లు వున్నారు. విజేతలైన విద్యార్థులను చండూరు ఎస్సై నర్సింగ్ వెంకన్న బహుమతులను, మెడల్స్‌ను, సర్టిఫికెట్లను అందించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించి చదువుకున్న పాఠశాలకు, పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరాటే శారీరక దృఢత్వానికీ, మానసిక వికాసానికి దోహద పడుతుందని, ప్రతి విద్యార్థి అంకిత భావంతో కరాటేను నేర్చుకొని రాణీంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్, గణేష్, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సోమప్ప దేవాలయంలో మహన్యాస లింగార్చన అభిషేకం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండలంలోని సోమప్ప సోమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం మహాన్యాస లింగార్చన అభిషేక కార్యక్రమం నిర్వహించారు. లింగర్చాన అభిషేక కార్యక్రమంలో నల్లగొండ జిల్లా దేవదాయ, ధర్మదాయ సహాయ కమిషనర్ కోదాటి భాస్కర్ శర్మ, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఈవో మృత్యుంజయశాస్త్రి, వెంకట్‌నారాయణ, ఎస్ఐ రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ,వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీ,నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, పెండెం సైదులు,పగటిపరి సోములు,మాలోతు బాలామణినాగు, కట్ట గణేష్‌రెడ్డి,కట్ట రామారావు, రహీం, కృష్ణారావు, అజయ్,గోపి,చిత్తలూరు రామకృష్ణ, నీల శ్రీను, గొల్ల శ్రీను, చందా సతీష్, తాళ్లూరి శ్రీను పాల్గొన్నారు.

# శివాలయంలో శివ పంచాక్షరి జపములు, నందీశ్వర పారాయణం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శివాలయంలో స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ బహుళ దశమి తేదీ:23.2.2025 ఆదివారం నుండి మార్గ బహుళ అమావాస్య తేదీ:28- 2-2025 శుక్రవారం వరకు ఆరు రోజులు శ్రీ స్మార్తాగమ ప్రకారము పంచాయినిక దీక్షతో కొండపైన గల అనుబంధ శివాలయంలో అత్యంత వైభవంగా శ్రీ మహా శివరాత్రి ఉత్సవములు నిర్వహించబడుచున్నవి. మంగళవారం ఉదయం నిత్య హవనములు, శివ పంచాక్షరి జపములు, నందీశ్వర పారాయణం, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములు వివిధ పారాయణములు, పారాయనీకులు గావించిరి. అనంతరము ఉదయము 10 గంటలకు రుద్ర హవనము యజ్ఞ బ్రహ్మ ఆధ్వర్యంలో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, పారాయనీకులు, పురోహితులు అత్యంత వైభవంగా నిర్వహించినారు. ఈ వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి, నరసింహామూర్తి, ఈవో భాస్కర రావు, ఉప కార్య నిర్వహణ అధికారి, సహాయ కార్యనిర్వాణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడినది.

# నల్గొండ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నాంపల్లి భాగ్య



నల్లగొండ రూరల్, మేజర్ న్యూస్ : నల్లగొండ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నాంపల్లి భాగ్య రెండోసారి నియమితులయ్యారు. హైదరాబాదులోని గాంధీభవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి చేతుల మీదుగా ఈ మేరకు నాంపల్లి భాగ్య నియామక పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా మహిళా కాంగ్రెస్ పట్టణ కార్యదర్శులుగా నిర్మల, నవనీతను నియమించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ పట్టణంలో మహిళా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు మహిళా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తానని పేర్కొన్నారు.

# శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంకేపల్లి, యడవల్లి, పెదనెమిల, బికుమల్ల, ఎర్రపహాడ్, మిర్యాల గ్రామాలలోని ఆలయాలు నేడు జరగనున్న శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబయ్యాయి. ఆయా గ్రామాలలోని ఆలయ కమిటీ చైర్మన్‌లు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణానికి కావలసిన ఏర్పాట్లను ఘనంగా చేశారు. శివపార్వతుల కళ్యాణానికి భక్తులు తండోపతండాలుగా తరలి రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# చామ్లేడు గ్రామంలో ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : చామ్లెట్ గ్రామంలో శ్రీ ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మో త్సవాలు, ప్రధమ వార్షికోత్సవం మంగళవారం కొనసాగుతున్నాయి. ఉమామహేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు రుద్ర హోమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం మహా పూర్ణహుతి చేసి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రధమ వార్షికోత్సవానికి విచ్చేసిన ప్రజలకు దేవాలయ ప్రాంగణంలో, పగడాల దేవేందర్, వారి తాతయ్య నాయనమ్మ మరియు నాన్న జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించారు.

# ఘనంగా హాలియా పబ్లిక్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

## ముఖ్య అతిథులుగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలో లక్ష్మి నరసింహ గార్డెన్స్ యందు పాఠశాల చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం హాలియా పబ్లిక్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. నేటి విద్యార్థులే రేపటి భావి భారత దేశానికి జాతి నిర్మాతలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం హాలియాలో స్థాపించిన హాలియా పబ్లిక్ స్కూల్ విలువలతో కూడిన విద్యను అందించిందని కొనియాడారు. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వం అందిస్తున్న నూతన విద్యా విధానాన్ని అందిపుచ్చుకొని మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలని కోరారు.

***తెలుగు అంటే మమకారం : చంద్రబోస్***

తెలుగు భాష ఎంతో గొప్పదని తెలుగులో మమకారం, సహనం ఓర్పు పరీక్షలను తట్టుకోగలిగితే విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత రచయిత చంద్రబోస్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషల సినిమాలు ఆస్కార్ నామినేషన్‌లకు అర్హత సాధించినప్పటికీ అన్ని అవార్డులు పొందలేవని అన్నారు. 90 ఏళ్లుగా తెలుగు పరిశ్రమ ఆస్కార్ అవార్డు సాధించలేక పోయిందని అన్నారు. తెలుగువాడిగా ఆస్కార్ అవార్డు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆస్కార్ అవార్డుతో తెలుగు ప్రజలకు గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. విద్యాసంస్థలు దేశానికి భావిభారత ఇంజనీర్లు, ఐపిఎస్‌లు అందించడం ద్వారా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా నాటు.. నాటు.. పాటను పాడి అలరించారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యాసంస్థలు నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన




సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, గౌరీ రాజా రమేష్ యాదవ్, మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, పాఠశాల డైరెక్టర్‌లు తడకమళ్ళ శ్రీనివాస్, ఉన్నం శ్రీనుబాబు, పేలపూడి బాలకృష్ణ, సక్రు నాయక్ ప్రధానోపాధ్యాయులు గోపీనాయర్, మోదాల రవీందర్, డేనిజా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి

## మంత్రి పదవి కాంక్షిస్తూ రాందాస్ శ్రీనివాస్ పాదయాత్ర



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ యరగండ్లపల్లి గ్రామం నుండి చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాలను ఏకం చేస్తూ పార్టీలతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో నిరుపేదలకు అండగా నిలుస్తున్నది ప్రజల మనిషి రాజన్న అని అన్నారు. మునుగోడు అభివృద్ధి ప్రదాత రాజగోపాల్ రెడ్డికి మొదటి మంత్రివర్గ విస్తరణలోనే ఆయనకు మంత్రిగా ప్రాధాన్యత కల్పిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నియోజకవర్గం ఇంత అభివృద్ధి చెందితే మంత్రిగా ఉంటే పది రెట్ల అభివృద్ధిని చూడొచ్చని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కెఆర్ఆర్

## ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలోని కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివిన చదువు వృధా కాదని, జీవితంలో తలెత్తుకొని స్థిరపడేలా చేస్తుందని, అందుకే ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించా లన్నారు. చదవడంలో క్రమశిక్షణ కలిగిన సైనికుల మాదిరిగా విద్యార్థులు ప్రస్థానం కొనసాగిస్తే తల్లిదండ్రులు కూడా ఆనందిస్తారని, పాఠాలు బోధించిన గురువులు సంతోషిస్తారని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజంలో మంచి పౌరుడుగా ఎదిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. సెల్ ఫోన్‌ను విద్యార్థులు మంచి మార్గానికి ఉపయోగించి, చెడు మార్గానికి దూరంగా ఉంచాలని, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకొని ప్రణాళికా బద్ధంగా చదివి ప్రయోజకులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల బదిలీపై వెళ్లిన లైబ్రేరియన్ ఎం.ప్రభాకర్ రెడ్డిని, యూ.డి.సి అన్వేష్‌నీ, కొత్తగా వచ్చిన జ్యోతిలక్ష్మి నీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వేముల వెంకటేశ్వర్లు, ఆర్.పిచ్చి రెడ్డి, జి.యాదగిరి, పి.రాజేష్, ఎం.రత్నకుమారి, బి.రమేష్ బాబు, జి.వెంకన్న, జి.నాగరాజు, పి.తిరుమల, ఎస్.గోపికృష్ణ, ఈ.నరసింహారెడ్డి, ఎస్.కే.ముస్తఫా, ఈ.సైదులు పాల్గొన్నారు.

## కార్మికులు క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థనలు



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైల ం ఎడమ గట్టు కాల్వ ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మట్టికూలి నీటితో నిండిపోయి సొరంగంలో చిక్కుకపోయిన 8 మంది కార్మికులు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటూ సిఐటియూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు మంగళవారం దేవునికి ప్రార్థనలు చేసి మానవహారం నిర్వహించారు.కార్యక్రమంలో జంజనం కోటేశ్వర రావు,పాషా,మస్తాన్,నాగల్‌మీరా,విజయ్, వెంకటమ్మ,భద్రమ్మ, లక్ష్మి, శ్రీదేవి,భూలక్ష్మి, స్వప్న, కళ్యాణి పాల్గొన్నారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం, జిల్లా యంత్రాంగం ఆదేశాల బేఖాతరు కారణం పై

# గుర్రంపోడు తహసిల్దార్ జి.కిరణ్ కుమార్ సస్పెండ్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకుగాను సెలవుల్లో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి.కిరణ్ కుమార్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులను జారీ చేశారు. గుర్రంపోడ్ తహసిల్దార్ జి.కిరణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు గత నెల 6 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ సెలవును మంజూరు చేశారు. అయితే సెలవు ముగిసిన అనంతరం జనవరి 17న విధులలో చేరవలసి ఉండగా, కిరణ్ కుమార్ విధులలో చేరకుండా సెలవును జనవరి 31 వరకు పొడిగించారు. ఆ తదుపరి మరోసారి ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు సెలవును పొడగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాల కింద లబ్ధిదారుల ఎంపికతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ కు సెలవును మంజూరు చేయలేదు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వెంటనే విధులలో చేరాలని కోరడంతో



పాటు, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను వివరణ ఇవ్వాలని కోరుతూ జి.కిరణ్ కుమార్ కు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ ఫిబ్రవరి 25 వరకు కిరణ్ కుమార్ విధులలో చేరకపోవడమే కాకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జిల్లా యంత్రాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో సెలవులో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి.కిరణ్ కుమార్‌ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, సస్పెన్షన్ కాలంలో సెలవు పై ఉన్న తహసిల్దార్ జి.కిరణ్ కుమార్ ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

సూర్య



### చలువ పందిరి నిర్మాణానికి విరాళం అందజేసి

# భక్తిని చాటుకున్న వేమిరెడ్డి జితేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీశ్రీశ్రీ శివరామ క్షేత్ర ఆలయంలో బుధవారం మహా శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా చలువ పందిరి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి తన వంతుగా రూ. 10,116/- నగదును ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నా రెడ్డికి అందజేసి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాతకు ఆలయ కమిటీ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, పిఏసిఎస్ డైరెక్టర్ జిట్టగొని యాదయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, కోనేరు శృజన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి కబడ్డీ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

### వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే మండల స్థాయి కబడ్డీ పోటీలను మునుగోడు మండల కబడ్డీ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలనీ వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొంపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమును పురస్కరించుకొని ప్రతి యేటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఈ నెల 26,27 తేదీలలో మండల స్థాయి కబడ్డీ పోటీలను సాయంత్రం 6 గంటల నుంచి 12 గంటల వరకు రెండు రోజుల పాటు ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహిస్తున్నామన్నారు. తన తల్లి వేదిరె పూలమ్మ జ్ఞాపకార్థం కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి క్రింద రూ. 15000/- ద్వితీయ బహుమతి క్రింద రూ. 7500/-లను ఈ నెల 28 న స్వామీ అమ్మవార్ల కళ్యాణ సందర్భంగా అందజేయబడునని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మరిన్ని వివరాలకు 9912770884, 9603390166 సంప్రదించగలరు అని తెలిపారు.

# భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీ అమ్మవార్ల అనుగ్రహం పొందాలి

### కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : కాకతీయుల కాలం నాటి బ్రహ్మ సూత్ర రామలింగేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అనుగ్రహం పొందాలని కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మహా శివరాత్రి సందర్భంగా కొంపల్లి గ్రామంలో ప్రతి యేటా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందన్నారు. మహా శివరాత్రి జాగరణతో పార్వతీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ నెల 28న శుక్రవారం రాత్రి స్వామీ అమ్మవార్ల కళ్యాణం తలంబ్రాలు నిర్వహించబడుతా యన్నారు. మార్చి 2న ఆదివారం ఉదయం అగ్నిగుండాలు, పెద్ద రథం, గ్రామ పర్యటన ఊరేగింపుతో వార్షికోత్సవం వేడుకలు ముగుస్తాయన్నారు. కొంపల్లి చుట్టూ పక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### ఎమ్మెల్యే సొంత ఖర్చులతో

# పులిపల్పుల చెరువులోకి కాల్వ పనుల ప్రారంభం

### - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం నుండి ఎలికట్టే, రత్తిపల్లి గ్రామాల మీదుగా పులిపల్పుల చెరువులకు నీటిని పంపించాలని మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ కాల్వ పనులను డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారుల చేత పరిశీలించారు. అట్టి పనులను మంగళవారం ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో జేసిబిని పంపించి నేరడ కుంట వరకు కాలువ తీసే పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కాలువ పనులు ప్రారంభం కావడంతో పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ, రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగొని రాజేష్ గౌడ్ గంగోరి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాగోని పాపయ్య, దొటి శ్రీను, దోటీ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గోపాగొని మహేష్, శవగోని మహేష్, ముక్తార్ పాషా, వెంకన్న పాల్గొన్నారు.

### వాహనదారుల పై దుర్భాషలాడుతున్న

# దుకాణ యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని దుకాణదారుల యజమానులు పై కఠిన తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి అధికారులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో చండూర్ రోడ్‌లో గల అపోలో ఫార్మసిలో మందుల కోసం వచ్చిన అతనిపై ఫార్మసి పక్కన గల దుకాణ యజమాని దుర్భాషలాడినారు. అపోలో ఫార్మసీలో మందులు తీసుకొని బండి దగ్గరికి వచ్చి వెళ్తుండగా ఇష్టం వచ్చినట్లు తిట్టినట్లు ఆయన వాపోయారు. గత కొంత కొన్నాళ్లుగా దుకాణ యజమానుదారులు పనుల నిమిత్తం వచ్చిన వాహనాదారులు దుర్భాషలాడటం పరిపాటిగా మారిందన్నారు. వెంటనే మండల అధికారులు చర్య తీసుకొని అన్ని రకాల దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.

# గీత వృత్తి రక్షణకై ఉద్యమించండి

### గీతా పని వారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బు వీరస్వామి

మునుగోడు, మేజర్‌న్యూస్ : గీత వృత్తి రక్షణకై ఉద్యమించండి అని గీతా పని వారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బు వీరస్వామి అన్నారు. మంగళవారం గీతా పనివారల సంఘం మునుగోడు నియోజకవర్గ సమావేశం ఎరుకల నిరంజన్ గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గీత వృత్తికి సమగ్ర చట్టం చేసి గీత కడుపులో సంక్షేమానికి 1000 కోట్ల నిధిని ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్సిటీలో గీత వృత్తికి సంబంధించిన శిక్షణను కల్పించాలి అని అన్నారు. అర్హులైన గీతా కార్మికులకు వృత్తి పింఛన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ భూమి ఉన్నచోట ప్రతి సొసైటీకి వన పెంపకానికి భూమి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగ సైదులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురిగి చలపతి, జిల్లా సహయ కార్యదర్శి పల్లె శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన లాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, గంటా నాగేష్ మాధవుని మల్లేష్ ఈదులకంటి కైలాస్ నాతి నరసింహ, మాధగోని మల్లయ్య, ఏ.నరసింహ బి.యాదయ్య, జి.గాలయ్య పాలకూరి యాదయ్య, గోపగోని సైదులు, కట్కూరి లింగస్వామి, కే.శేఖర్, కే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జటంగి వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేము

### అకాల మరణం చాలా బాధాకరం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః జటంగి వెంకటేశ్వర్లు బార్ అసోసియేషన్ సెక్రటరీగా, ఉపాధ్యక్షులుగా చేసిన సేవలు మరువలేమని ఐఏఎల్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాతి సవీందర్ కుమార్, జిల్లా అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్‌లు అన్నారు. చివ్వెంల మండల కేంద్రంలో ఖమ్మంపహాడ్ గ్రామంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో క్రియాశీలక కార్యకర్తగా పాల్గొంటూ వట్టిఖమ్మంపహాడ్ గ్రామ సర్పంచిగా పని చేశారన్నారు. గ్రామాభివృద్ధి కోసం తను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు. సూర్యాపేట కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తూ బార్ అసోసియేషన్ సెక్రటరీగా ఉపాధ్యక్షులుగా అనేకసార్లు పనిచేస్తూ కోర్టు అభివృద్ధిలో వారు చేసిన సేవలు ప్రశంసనీయం అన్నారు. వారి అకాల మరణం న్యాయవాదులకు బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటు, ఆయన సేవలు మరువలేమన్నారు. ఆయన ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తోగిటి మురళి, ఎరగని వెంకటేశ్వర్లు, దొరపెల్లి రమేష్, శ్రీనివాస్ నాయుడు, కంచర్ల సతీష్ కుమార్, పత్తిపాక రాధాకృష్ణ, అనంతుల సందీప్ నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# తపస్ బలపరచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

### బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ బలపరిచిన ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తపస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ ఉద్యోగ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయవాద ఉపాధ్యాయ సంఘం తపస్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. తపస్‌లో ఉంటే ఉపాధ్యాయులు క్రమశిక్షణ కలిగినవారని, వారు ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో బోధన చేస్తారని, సెలవు పెట్టకుండా గైర్హాజరు కారన్నారు. తపస్ ఇచ్చిన మద్దతుతో తాను హైదరాబాదు రంగారెడ్డి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా విజయం సాధించానన్నారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు అందరూ పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జిల్లా నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తాను గెలిస్తే ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పన, మెరుగైన సౌకర్యాలు, ఆధునిక ల్యాబ్‌ల ఏర్పాటుకు కేంద్రం నుండి నిధులు తీసుకుని వస్తానన్నారు. సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇతర సిబ్బందికి బేసిక్ పే ఇవ్వడంతోపాటు వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదరిశ యామా రమేష్, మురళీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్మీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట పోలీస్ బందోబస్తు

### - సిఐ చరమందరాజు

హుజూర్‌నగర్‌రూర ల్,మేజర్‌న్యూస్ః ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ చరమందరాజు తెలిపారు. మంగళవారం సర్కిల్ పరిధిలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పట్టణంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో నందు 185 మంది, గరిడేపల్లిలోని ఎంపిపి పాఠశాల నందు 94 మంది, నేరేడుచర్ల జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల నందు 95 మంది, పాలకవీడు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల నందు 22 మంది మఠంపల్లి ఎంఆర్‌సి భవనం మీటింగ్ హాల్ నందు 34 మంది ఓటర్లు మొత్తం 430 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్కో పోలింగ్ సెంటర్ నందు ఆరుగురు పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

కనగల్,మేజర్‌న్యూస్ః మండల కేంద్రమైన కనగల్ గ్రామంలో శ్రీ పార్వతి బండి రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమైనట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పోతులపాటి శంకరశర్మ తెలిపారు. ఉదయం 6గంటలకు నుంచి గణపతి పూజ,శైవశుద్ధి మహాపుణ్యాహవాచనం,అంకురార్పణ,అఖండ దీపారాధన,వాస్తు పూజ హోమం నిర్వహించారు. 26న బుధవారం మహాశివరాత్రి ఉదయం 6గంటల నుంచి పంచామృత సహిత మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,రాత్రి జాగరణ భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అర్చకులు పేర్కొన్నారు.

# నల్లగొండ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కనగల్ మండల వాసి

కనగల్,మేజర్‌న్యూస్ః నల్లగొండ మహిళా పట్టణ కాంగ్రెస్ అద్యక్షురాలిగా కనగల్ మండలం పొనుగోడుకు చెందిన నాంపల్లి భాగ్యను రెండోవసారి నియమించారు. హైదరాబాదులోని గాంధీ భవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు మొగిలి సునితారావు,జిల్లా అద్యక్షురాలు గోపగాని మాధవి చేతులమీదుగా ఆమేకు నియమాక పత్రాన్ని అందజేసారు. మహిళ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శిలుగా నిర్మల,నవనీతలకు సైతం నియామక పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా నాంపల్లి భాగ్యగారు మాట్లాడుతూ తన నియామకంకు సహకరించిన రాష్ట్ర రోడ్లు,భవనాలశాఖ, సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానన్నారు.

### ఎన్నికల ముందు ఎల్ఆర్ఎస్ ఫ్రీగా ఇస్తామని

## కాంగ్రెస్ మాట తప్పి ప్రజలను మోసం చేస్తుంది

### - బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎన్నికలకు ముందు ఫ్రీగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులుకోడా వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షలో ప్రజల చేతిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేయాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.

## విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్‌ను మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాన్ని రాబోయే రోజుల్లో పెద్ద సహకారంతో స్పోర్ట్స్ హబ్‌గా, మినిస్టేడియం వచ్చే విధంగా ప్రతి క్రీడాకారునికి, యువకులకు అందుబాటులో ఉండే విధంగా చేయడమే ప్రధాన లక్ష్యంగా ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారుడు తన్నీరు శ్రీను, పాఠశాల హెచ్ఎం, పీఈటీ షేక్ ఉస్మాన్ పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు అలహరి నరసింహాచార్యులు, ముడుంబై అన్వేష్‌కుమారచార్యులు ఆంజనేయ స్వామివారికి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం, సింధూరంతో అలంకరించిన నాగవల్లి దళాలతో సహస్రనామార్చన పూజలు నిర్వహించి స్వామివారికి అరటి పండ్లను,పులిహోర,దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం,భక్తులకు తీర్ధప్రసాదాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

### - ఎంపిడివో సరోజ

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని గ్రామాలలో నర్సరీలను ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా నిర్వహించాలని ఎంపిడివో సరోజ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీని ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 32 గ్రామపంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను ఏర్పాటు చేసినట్లు,నర్సరీలను ఉపాధి సిబ్బంది సక్రమంగా నిర్వహించాలన్నారు. వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కలను పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు కలుపులు తీస్తూ నీటిని అందిస్తూ నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆమె వెంట ఏపివో సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, వాచర్ కానుగు పద్మ పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారుడు అనిల్‌యాదవ్‌ను సన్మానించిన యువకులు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రం తరపున మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన సంకబుడ్డి అనిల్‌యాదవ్ 71వ జాతీయస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆడి కల్లూరు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో కల్లూరు యువకులు అనిల్‌యాదవ్ ను ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ గ్రామాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీసుకవెళ్లాలని, క్రీడా రంగంలో దేశం గర్వించేలా నీ ప్రతిభను కనబర్చాలన్నారు.కార్యక్రమంలో బుడిగె సతీష్ కుమార్, చామకూరి వినోద్, ఫణికుమార్, అనంతు సతీష్,పుల్లెంల వీరస్వామి, బుడిగ వినయ్, కుక్కడపు మనోజ్, నవీన్, వేణు, బత్తిని సంజయ్ పాల్గొన్నారు.

## పార్వతీ పరమేశ్వరులపై నేరుగా పడిన సూర్యకిరణాలు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని శివాలయంలో ఉన్న పార్వతీ పరమేశ్వరులపై మంగళవారం సూర్యకిరణాలు మంగళవారం నేరుగా పడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొంపెల్లి కృష్ణశాస్త్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘమాసంలో శివరాత్రి ముందు రోజు,శివరాత్రి రోజున సూర్యకిరణాలు గర్భ గుడిలోని మూలవిరాట్లను తాకుతాయని తెలిపారు.సూర్యభగవానుడు శ్రీపార్వతీ పరమేశ్వ రుల విగ్రహాలపై సూర్యకిరణాల రూపంలో స్వామివారి విగ్రహాన్ని తాకడం అద్భుత దృశ్యంగా భక్తులు చెబుతున్నారు. ఈ విశేషాన్ని పురస్కరించు కుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### మహాశివరాత్రి జాతర సందర్భంగా

## ఎద్దుల పందే ముల పోటీలు

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి మహాశివరాత్రి జాతర సందర్భంగా జాతీయ స్థాయి ఎద్దుల పందేముల పోటీలు ఈ నెల 26 నుండి 2వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఎద్దుల పందేముల పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ నెల 26న పాలబండ్ల విభాగం, 27న రెండు పండ్ల విభాగం, నాలుగు పండ్ల విభాగం, 28న ఆరుపండ్ల విభాగం, మార్చి 1వ తేదీన జూనియర్ విభాగం, 2న సీనియర్ విభాగంలో ఎద్దుల పందెముల పోటీలు జరుగుతాయి అన్నారు. ఎద్దుల పందేముల పోటీలను రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాలశాఖ ఎత్రత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, ప్రముఖులు ప్రారంభించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎద్దుల పందేముల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కొట్టె సైదేశ్వరరావు,ముడెం వెంకటరెడ్డి,ఏసిరెడ్డి వీరారెడ్డి, వేడిపాల శంకర్‌రెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డి, బుస్సా అప్పారావు, కందుల సురేష్,బోగాల కొండారెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు బోనస్ బకాయిలను విడుదల చేయాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః రైతులు పండించిన వరి పంటకు క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని బిజెపి కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన పంటకు రూ.500ల బోనస్ వస్తుందన్న ఆశతో రైతులు తమ ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు అమ్మడం జరిగిందని, మూడునెలలు గడిచిన రైతులకు ఇప్పటి వరకు రూ.500ల బోనస్ అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కాక, రైతుభరోసా డబ్బులు పడకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం జరిగేలా బోనస్ బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా అలరించిన గ్రీన్ గ్రోవ్ వార్షికోత్సవ వేడుకలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పురపాలక కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందుగల ఎస్ ఎం రెడ్డి వివాహ వేడుకల మందిరంలో గ్రీన్ గ్రోవ్ పాఠశాల దశమ వార్షికోత్సవం పూర్తి చేసుకొని 11వ వార్షికోత్సవంలో అడుగడుతున్న సందర్భంగా "కల్చరల్ ఫెస్ట్" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత ధర్మజాగరణ విభాగంలోని పరియోజన్ సహా సంయోజక్ లక్ష్మీకాంత్ రెడ్డి, చౌటుప్పల మండల విద్యాశాఖ అధికారి ఈ గురువారావు, ప్రముఖ సినీ సీరియల్ కళాకారిణి రాగిణి, సినీ ఆర్టిస్ట్ వేణు శ్రవణ్, అనిల్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారులు బండి అనిల్ కుమార్-వీణ రెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు, విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయ, దేశభక్తి పాటలతోవాళ్ల నృత్య ప్రదర్శనలతో సభా ప్రాంగణాన్ని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... తల్లిదండ్రులు విద్యార్థికి మార్కులు ర్యాంకులో పట్ల మాత్రమే తెలుపుతున్నారు కానీ ఆత్మస్థైర్యం మనోధైర్యం నింపడం లేదని అన్నారు. సమాజంలో చాలామంది ఉపాధ్యాయులు తయారవుతున్నారు ఉపాధ్యాయుల యొక్క పాత్ర పుస్తక పాఠాలు జీవిత పాఠాలు కలిపి చెప్పేవారిని గురువు అని గుర్తు చేశారు. పలు ఉదాహరణలతో వివరించారు. పాఠశాల యొక్క బాధ్యత మొక్క యొక్క ప్రాధాన్యతతో పోల్చి మొక్కకు నీరు పోసే పని పాఠశాల యొక్క బాధ్యత అని తల్లిదండ్రులకు తెలిపారు. దాని యొక్క రక్షణ తల్లిదండ్రులు రక్షించుకోవాలని సూచించారు. ఇల్లు,బడి కృషి చేస్తేనే విద్యార్థి యొక్క భవిష్యత్తుకు పునాదులు వెయ్యొచ్చని తెలిపారు. ధనం ముఖ్యం కాదు పిల్లలకు మన ధర్మం పట్ల సమయం వేచించి అన్నారు. అమ్మ ఒడి తొలి బడి అమ్మ ఒడే తొలి బడి అని ప్రపంచానికి గొప్ప మేధావులు అందించే శక్తి అమ్మకే ఉందని కొనియాడారు.






ఛత్రపతి శివాజీ మహారాజ్ తల్లి జిజియా మాత సన్నివేశాన్ని గుర్తు చేశారు. ప్రతి తల్లి జిజియా మాత ను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలకు వినయ విధేయతలతో పాటు సంస్కారాన్ని పట్ల గౌరవాన్ని తెలియజేయాలని తల్లిదండ్రులను కోరారు. నేటి సమాజంలో విద్య అనంతరం తల్లిదండ్రులకు తన సంతానానికి సంబంధం లేకుండా పోతుందని అన్నారు. సంతోషం మనసుకు సంబంధించినది సుఖం సుఖం శరీరానికి సంబంధించిందని తెలిపారు. కావున విద్యార్థులకు సుఖం కాదు సంతోషాన్ని కోరుకునే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షల పట్ల బ్రహ్మి ముహూర్తంలో లేచి విద్యను అభ్యసించినట్లయితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. వినాయక చవితి శక్తి ప్రదర్శన పండుగ కాదు విద్యార్థుల కోసం సూపర్ బ్రెయిన్ ఎక్ససైజ్ సంబంధించిన పండుగని గుర్తు చేశారు. భారతీయ సనాతన ధర్మంలో మాత్రమే ప్రకృతి అనే పదం దాగిందని ఈ సందర్భంగా తెలిపారు. మంచి ఉత్తీర్ణులతో మంచి ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి గురువారావు మాట్లాడుతూ... పట్టుదలతో చదివితే ప్రతి ఒక్కటి సాధ్యమని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. అనిల్ రెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ సలహాదారులు బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి పేద విద్యార్థికి సరైన విద్యను అందించడమే వారి యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల సమయాన్ని వేచించి అనునిత్యం పర్యవేక్షణలో ఉండాలని సూచించారు.




అనంతరం పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా ఆడించిన ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి, అధ్యాపక బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్

అర్వపల్లి, మేజర్‌న్యూస్ : అర్వపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్మాల నందు మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎమ్మెల్యేగా విజయ్, డిఇఓగా చరణ్, ఎంఇఓగా ఉదయ్, ఎమ్మెల్సీగా అరవింద్, డిప్యూటీ ఇఓగా రామ్ చరణ్, ఏఎపిసి చైర్మన్‌గా మమత, సర్పంచ్‌గా కావ్య, ప్రధానో పాధ్యాయులుగా శిల్ప వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు భాస్కర్, స్నేహాలత, సంధ్యారాణి, సూర్య, హరీష్, మాధవి, లింగయ్య, శ్రీను, మంగ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు..


- బందోబస్తుకి 300 మంది పోలీసులు
- 144 సెక్షన్ అమలు
- ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు
- పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ఈనెల 27వ తేదీన జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి, అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడంలో పోలీసు ప్రాథమిక విధి అని, మార్గంలో అన్ని స్థితిగతులు పరిశీలించాలని, ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు క్యూలైన్‌లో ఉండాలన్నారు. పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్ళవద్దన్నారు. ఇతరులను పోలింగ్ బూత్‌లోకి అనుమతించవద్దని అన్నారు. ఈనెల 27వ తేదీన జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని వివరించారు. దీనికి సంబంధించి 300 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని వెల్లడించారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందని అన్నారు. ఏడు రూట్స్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్‌బూత్‌ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని, సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని, క్యూలైన్లలో నిల్చొని ఓటు వేయాలని ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దని సూచించారు. సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్‌లోకి అనుమతి లేదని గ్రహించాలన్నారు. 163బిఎన్ఎస్ఎస్ సెక్షన్ (144 సెక్షన్) అమలులో ఉన్నదని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలని ఎస్పీ వివరించారు.

# కాకతీయుల కళావైభవం నాగులపహాడ్ శివాలయాలు

- శతాబ్దాలు గడిచినా చెక్కు చెదరని శిల్పకళ
- కోరిన కోరికలను సంవత్సరంలోపు తీర్చే త్రికుటేశ్వరులు
- శివరాత్రి జాతరకు ఆలయాలు ముస్తాబు
- నేటి నుండి ప్రారంభమవనున్న జాతర ఉత్సవాలు
- మూడు రోజుల పాటు జరుగనున్న జాతర
- కనువిందు చేయనున్న క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు











పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కాకతీయుల కళా వైభవానికి ప్రతీ కగా నాగులపహాడ్ శివాలయాలు నిలుస్తున్నాయి. శిల్పకళా విశిష్టతతో నిర్మితమైన ఈ ఆలయాలు మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో ఉన్నాయి. ఈ ఆలయాలు రాజధానికి 140 కిలోమీటర్లు, హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై గల సూర్యాపేట జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఈ ఆలయాల నిర్మాణంలోని చిత్ర కౌశలం, శిల్పకళా నైపుణ్యం ఓ మహా అద్భుతం. ఈ కాకతీయ శిల్పకళా చాతుర్యం ఇన్నేళ్ళు గడిచినా, ఈ నాటికి చూపరులకు అమితానందాన్ని కలిగిస్తుంది. రామాయణ, మహాభారత ఘట్టాలు, నాట్య శాస్త్రముతో మూర్తీభవించినట్లుగా స్తంబాల మీద, కప్పుల మీద కనబడుతుంది. నల్లరాతి నాట్యకత్తెల వలే ఆ విగ్రహాల అలంకరణలు, వాటి త్రిభంగీ నాట్య భంగిమలు శిల్పకారుల్నే సమ్మోహితుల్ని చేస్తున్నాయి.

**కాకతీయుల కళావైభవానికి సజీవ సాక్ష్యం జంట ఆలయాలు...**

కాకతీయుల నాటి కళా వైభవానికి నాగులపహాడ్ దేవాలయాలు సజీవ సాక్ష్యం. నామేశ్వర, ఐతేశ్వర, కాటేశ్వర నామాలతో త్రికూటేశ్వర ఆలయంతోపాటు దేశంలోనే అతి తక్కువగా ఉన్న వీరభద్రస్వామి ఆలయాలు జంటగా నాగులపహాడ్ గ్రామంలో మూసీ నది ఒడ్డున నిర్మింపబడ్డాయి.

**శివరాత్రికి ముస్తాబు...**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాకతీయుల నాటి దేవాలయాలైన పిల్లలమర్రి, పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయాలకు దీటుగా మూసీ నది ఒడ్డున నిర్మితమైన నాగులపహాడ్ త్రికూటేశ్వర శివాలయాలకు భక్తుల రద్దీ నానాటికి పెరుగుతుంది. ఇప్పటికే మహాశివరాత్రిని పురస్కరించుకొని దేవాలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యుత్ దీపకాంతులతో దేవాలయాన్ని అందంగా ముస్తాబు చేశారు.

**నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం...**

మహాశివరాత్రి రోజున ఉదయం 4 గంటలకు గణపతి హోమంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. తెల్లవారు జాము నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు భక్తులు స్వహస్తాలతో అభిషేకాలు, మధ్యాహ్నం గ్రామ వీధులలో పల్లకిసేవ, రాత్రి లింగోద్భవ కాలంలో కళ్యాణం, అన్నదాన కార్యక్రమం, రథోత్సవం, స్వామివారి ఊరేగింపు అనంతరం ఉత్సవాలు ముగియనున్నాయి.

**కనువిందు చేయనున్న క్రీడా-సాంస్కృతిక కార్యక్రమాలు...**

మహాశివరాత్రి సందర్భముగా ప్రతీ ఏటా ఈ ఆలయ ఆవరణలో మూడు రోజులపాటు జరిగే జాతరలో జరిపే క్రీడా-సాంస్కృతిక పోటీలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో కబడ్డీ, కోలాటం, నాటికలు వంటి పోటీలను నిర్వహకులు ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా కబడ్డీ, కోలాటం వంటి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటి చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు.